కథానిక

# వెంటాడే పగ

సులోచన

'ఈ కొంపలో ఒక్క క్షణం వుండనండీ; సత్వరం ఈ యిల్లు మార్పించకపోతే లాభంలేదు' ఆ మాటలు ఎంత బాధతో అన్నదో అప్పుడే గడపలో అడుగిడిన రామారావుకు అర్థం కాలేదు. టీచరు వుద్యోగం చేస్తూ, ప్రతి ఒక్కరినీ భార్య ఆనంద పడడానికి చేస్తూ వుండే అతనికి ఆమెలో బాధని యీవాళ చూడగలిగాడు. అనుదినం బడినుంచి రాగానే ఆనందంతో ఆహ్వానిస్తూ, ఏదో క్రొత్త కబుర్లు చెబుతూ నవ్వుకొంటూ వుండడం - ఇన్నాళ్ల నుంచీ జరుగుతూన్న పనే. కాని, యీవాళ ఆమెలోని బాధ అర్థంకాలేదు.

ఇల్లు మారిస్తే వచ్చేలాభం ఏమిటో, మార్పించకపోతే లాభం ఎందువల్ల లేదో, అసలు మార్పించాల్సిన అగత్యం ఎందువల్ల కలిగిందో- మొదలైన సమస్యలకు పరిష్కార మార్గం పాలుపోక భార్యను అడిగేందుకు సంసిద్ధుడై, గొంతు మార్చి, అతి నెమ్మదిగా-

'ఇవాళ నిర్మలగారు ఏదో అవ్యక్తంగా బాధపడుతున్నట్టున్నారు, కారణం?'

'మీ అవివేకాన్నీ, అశ్రద్ధనీ అనుగ్రహించలేక' విసవిస నడిచి యింట్లో కెళ్ళింది.

రామారావు కేమీ అర్థం కావడంలేదు ఈ ప్రవర్తన. తను ఇన్నాళ్లుగా చేస్తూన్న అవివేకం అశ్రద్ధ తెలిసుండికూడా 'ఫలానా' అని చెప్పకండా, ఈరోజు చెప్పి అర్థంగాని ఆలోచనల్లోకి దించటంవల్ల నిర్మలభావం ఏమై వుంటుందో అతనికి అనూహ్యంగా తోచింది. అసలు అతని గొంతు పట్టుకుందల్లా రెండో మాట-అశ్రద్ధ. తను ఆమెయెడల చేస్తూన్న అశ్రద్ధ, ఏ విషయంలో అశ్రద్ధ, ఏ ప్రవర్తనలో సతమతమవుతున్నాడు. ఒక నిశ్చయానికి రాలేక పోతున్నాడు. పరుగెత్తాడు భార్య దగ్గరకు. మంచంమీద, దిండులో ముఖం దూర్చి ఏడుస్తోంది, వెక్కి వెక్కి ఏడుస్తోంది. అశ్రువులు దిండును తడుపుతున్నాయి, జుత్తు చిందర వందరగా వుంది. ఈ దృశ్యం అతనిలో ఆశ్చర్యాన్నే కాకుండా, అనుమానంకూడా కలిగేందుకు అవకాశాన్ని కల్పించింది. మంచం కట్టే మీద కూచున్నాడు శూన్యంకేసి చూస్తో. అంతకు మించి ఆమెను కారణాలు అడగలేదు. భర్త వచ్చాడనిగాని, తన ప్రవర్తన అర్థంకాక అర్థంచేసుకోవాలని వచ్చాడనిగాని, తను భర్తను అయోమయంలోకి దించుతున్నాననిగాని ఆమె అనుకోలేదు. కనీసం తను ఆ మాత్రం జ్ఞానం కలిగివుండాలనేదికూడా మర్చిపోయింది.

కొన్ని క్షణాలు అలానే గడిచాయి. చివరకు ఆమె తల పట్టుకొని తన తొడమీద వుంచుకొని విశీర్ణమై విస్మయాన్ని గొలిపే ముంగురుల్ని, స్నిగ్ధమైన చెక్కిళ్ళను తడిపే అశ్రువుల్ని తనచేత్తో ఆమె పైట కొంగుతో తుడిచాడు. అతన్ని కావిలించుకొని మరీ-గట్టిగా ఏడుస్తోంది. ఆ శోకాన్ని చూసి ఏమని అర్థంచేసుకోవాలో అవగాహన కాక, అనుమానం తోచింది 'ఎవడన్నా, ఏమన్నా—' కాని దానికి బలం కనపడలేదు.

అడిగాడు—

'ఏమిటీ ఈ ఏడుపు?' జవాబు రాకముందే మరోక ప్రశ్న, అనుమానాస్పదమైన ప్రశ్న—

'ఎవడన్నా—?' ఆ ప్రశ్నలో అర్థంకాని ఆత్రుత-అనంతమైన ఆదుర్దా.

మళ్లీ అడిగాడు జాలిగా—

'అర్థం కావడం లేదు. ఏమని అర్థం చేసుకొనేది. నీ స్థితి, శోకం, కళావిహీనమైన నీ ముఖం చూసి నాకుకూడా ఏడుపు వొస్తోంది. అంతకంటె నేచేయదగింది తోచటంలేదు. చెప్పు సవిస్తరంగా, సమగ్రంగా దాచకండా చెప్పు. కష్టంభర్తతో నివేదించటంలో తప్పులేదు. అదే ఉత్తమసాధ్వి చేసేపని. అదిసరైనా సరే యిన్నించటంలో లోపంజరగనీయను. నీకు సంభవించిన ఘోరవిపత్తేమిటో, ఇంతగా శోకాన్ని వ్యక్తపరచిన దుర్భర సంఘటనేమిటో—భయందేనికి

చెప్పవా?-చెప్పలేవా? అంత విపరీతమా?' ఆమె నుంచి జవాబు తీసుకోలేక పోతున్నాడు, తీసుకునేందుకు కష్టపడుతున్నాడు.

భుజాలు వూపుతున్నాడు చెప్పమని. ఆమె ఏదన్నా తప్పు చేస్తే, భర్తకు చెప్పటానికి ఇంతగా వ్యధచెందదని అతనికి తెలుసు. ఇది ఆమెవల్ల జరిగింది గాదు; ఎవరివల్లనో ఏదో తప్పు జరిగుంటుంది, చెప్పేందుకు భయపడుతుంది. అని వూహించుకొని 'ఏదో జరిగుంటుంది. నీవల్ల జరిగుండదు. చెప్పు. నేనేమన్నా అంటానని భయపడుతున్నావా? నేనేమీ అనను' అని అన్నాడు.

ఏడుపుని అణచుకొని, ఎర్రగా కందిన చెక్కిళ్ల మీద రాలిన అశ్రువుల్ని పైటకొంగుతో తుడుచుకుంటూ—

'నామాట వినండి, చెవిని బెట్టండి! తత్‌క్షణం ఈ యిల్లు మార్పించండి! కారణాలడక్కండి, అనంతంగా వున్నాయి. ముఖ్యంగా ఆయ...' ఆగింది. అప్రయత్నంగా, హఠాత్తుగా ఆగింది, అదుపుఆజ్ఞలలో లేని గొంతు.

'ఆయన! ఎవరాయన? ఏం చేశాడు? ఏమన్నాడు?' ప్రశ్నించాడు రామారావు.

'ఎవరా నీచుడు, చెప్పు. త్వరగా చెప్పు! డొక్క చీరేస్తాను. ఏమన్నాడు?'

'నామాట వినండి, మార్పించండి! మరి ఆయన అనుక్షణం చూసే చూపుల్ని భరించలేను- సహించలేను. ఆచూపుల్లో- ఎందుకులెండంటా. ముందు యిల్లు మార్పించండి.'

'చెప్పు-ఆచూపుల్లో.'

'నేకావాలని...నన్ను అనుభవించాలని, మళ్ళీ ఆచూపుల్లోనే ఓ హెంపన 'ఏం వస్తావా? రాకపోతే నిన్ను ఏం చేస్తానో చూడు! అనే అధికారం. నన్ను చూసింది మొదలు వెకిలినవ్వు- కన్నుగీటటాలు...ఏం! రాత్రికి...అనే అసభ్యపు మాటలు' ఏడుస్తోంది ఇదంతా విని కూడా యిల్లు మార్పించరా అని, ఇది మీకు అసహ్యం, అవమానం కాదా ని, మీరంత అసమర్థులా.'

విషయం విన్నాక రామారావు రోషకషాయనేత్రుడయ్యాడు. అంత కోపంలోనూ నిర్మలది కించితయినా తప్పు లేదని తెల్సుకొన్నాడు. అసలు పరాయివాడి భార్యని చూడటం ఏమిటి? అథవా చూసినా కన్నుగీటటాలు...వెకిలినవ్వులు...ఉద్దేశ్యం ఏమిటి? సహోపాధ్యాయుడి భార్య గదా అన్న భావం వాడికి ఎందుకు లేకపోయింది. బి.ఏ., బి ఇ. డి. చదివి సంపాదించుకొన్న జ్ఞానం. ఇదే నన్నమాట! తను పరాయివాడి భార్యవంక ఆశగా చూసి అసభ్యంగా మాట్లాడితే తన భార్యపట్ల పరాయివాడు కూడా అంతేనన్న జ్ఞానం వాడికి వుండక్కర్లేదూ! చదివాడు-చదువు, దేనికి? రామారావు ఆవేశపడుతున్నాడు.

ఆడదానిలో కోపం లేకపోతే మొగవాడెందుకు అసభ్యపు చేష్టలు చేస్తాడు అనేదాంట్లో రామారావుకు పూర్తినమ్మకం లేదు. ముఖ్యంగా నిర్మల విషయంలో ఆమాటలకు బలం లేదంటాడు. నిర్మల ఈ కాలంలో వుండాల్సిన యువతి కాదని రామారావు అభిప్రాయం. జీవితపు విలువ తెలుసుకొని, లోతుల శకలాల్ని శేముషీవిశేషంతో అవగాహన చేసుకొని జీవించే మనుష్యుల్లో నిర్మల ఒకర్తె.

రామారావు నేరుగా, నిర్మల వారించినా, ఆగకుండా ఆయన యింట్లోకెళ్లాడు. ఏదో రాసుకొంటున్నాడు. ఆయన మొఖంలో నిశ్చింత, నిశ్చలత దృగ్గోచరమైంది. ఇంత తొందరగా, గాబరాగా అతనొచ్చింది దేనికి? ఏం చేయాలని? ఏం చేయగలడం? అసలు ఆతొందరలో అతను చేయాలని వచ్చింది మర్చిపోయాడు. సహోపాధ్యాయుణ్ణి చూడగానే- అతనిలోని నిశ్చలతని, విగ్రహాన్ని చూడగానే నవ్వుకొని యింటికొచ్చాడు. ఏం చేస్తాడు, పాపం! ఆయన్ని జయించే శక్తి లేదు. బి.ఏ వరకు కష్టపడి చదివి, టీచరుద్యోగం చేస్తూ జీర్ణించుకున్న విజ్ఞానం, సంస్కృతులైతే వున్నయ్ కాని ఆయనంత బలం ఎక్కడిది.

ఏమీ చేయలేక తిరిగి వచ్చాడన్న సంగతి గ్రహించుకొన్నాక నిర్మల భర్తని ఏమీ అనలేకపోయింది. కర్మ అనుకొని తృప్తిపడటం ఆమెకు చాతకాలేదు.

రామారావు అన్నాడు—

'ఇల్లు మార్పిస్తాను, త్వరపడవాకు' అతన్ని ఏమీ చేయలేక ఈమాటలు అన్నాడని ఆమెకు తెలుసు. తను అశక్తుణ్ణని, అసమర్థుణ్ణని భార్య దగ్గర నిరూపించటం కంటె అవివేకం లేదని

పోవటానికిగాని గతుల్లేవు. ఈవిధంగా పెళ్ళి చేసుకొని మరొకవ్యక్తిని అణగద్రొక్క వద్దంటోంది నా జ్ఞానం. మరొక జీవితంమీద కసి నలిపి పారేయనంటోంది నాజీవితం.

'పెళ్ళి' చేసుకొంటే నాకే వస్తుంది అధికారం. ఎందుకు? తగలెయ్యనా? ఎవరిమీద? భార్యమీద. ప్రపంచంలో మరెవరనూ అజమాయిషీ చెయ్యలేని నేను, భార్యను అదుపాజ్ఞలలో పెట్టగలిగితే మాత్రం నేనొక ప్రయోజకుడిని కాను. అది ఒక 'ప్రజ్ఞ' కూడా కాదేమో. అదీగాక, 'కాసీ' సంపాదించటం చేతగాని వాడికి నాకెందుకు పెళ్ళి. బిల్లిగవ్వ సంపాదించటం చేతగాని వాడికి ప్రయోజకులందరూ పెళ్ళిళ్లు చేసుకొని, తమ ప్రతాపాన్నంతా భార్యలమీద ప్రయోగిస్తూ జీవించటం నేను చూస్తున్న విషయమే. అందుచేతనే వాళ్ళలో నేనొకడను కావాలన్న వాంఛ లేదు నాకు.

'చిన్నప్పటినుండీ మా అన్న జీవితాన్ని చూస్తున్న నాకటువంటి భావం కలిగిందంటే ఆశ్చర్యపడవలసిన అవసరమేమీ కనుపించదు. పెళ్ళి చేసుకోవటం, భార్యతో కాలం గడపటం, పిల్లల్ని కనడం, సంపాదిస్తూనే ముసలివాళ్లు కావటం, అకస్మాత్తుగా మనుమలను ఎత్తుకోవాలనే కోర్కె మనస్సులో ఉండగనే చచ్చిపోవడం-ఇదంతా రోజూ జరుగుతూన్న విషయమే. చనిపోయిన తరువాత మనని తలచేవారుండరు. సంవత్సరానికొకసారి తద్దినం వస్తే తప్ప. అటువంటి అగాధంలో పడి జీవించి జీవించి కళ్లు పోవటం నా కిష్టంలేదు కనుక నాకు పెళ్ళి అంటేకూడ భయమేస్తోంది.

మనం చనిపోయిన తరువాత మనం ఒకప్పుడు ఈప్రపంచంలో పుట్టి పెరిగి, నశించామని అనుకోటానికెటువంటి ఆధారాలూ కనుపించవు. అటువంటి ఆధారాలను నిర్మించుకోవాలంటే అగాధాలలో పడకుండా తప్పించుకొని పాటుబడాలి. 'పెళ్ళి' చేసుకొన్నామంటే, పిల్లలను కనటం, వాళ్ళను పోషించి చదువు చెప్పించి, వాళ్ళచేత చివాట్లు పెట్టించుకోవటం తప్పకుండా జరుగుతుంది. కాని మిగిలిన పనులు చేయటానికి వ్యవధి ఉంటుందనే నమ్మకం లేదు.

దిగులుపడకు. నేను మాత్రం ఇంతకంటే ఏం చేసేది?' అన్నాను నిస్పృహతో.

మాట్లాడకుండా లోలోపలకుమిలిపోతోంది. నన్నేమీ అడగలేకుండా ఉన్నది.

'నాకుద్యోగం దొరకక పోవటం నీకు తెలిసిన విషయమే. మా అన్నమీద ఆధారపడి సంవత్సరం నుండి జీవించాము. కాని అతనికికూడ మనమంటే ఏవగింపు పుట్టుకొస్తోంది. ఈ సమయంలోనే బయటకు పోతే మంచిది. నాకు పెళ్ళి వద్దని అంటే, కాదు కూడదని అంటగట్టాడు. తనమీద ఏదో వచ్చి పడుతుందని గొడవచేసి నన్ను దీనిలోకి తోసి నాకు కనీసం సాయం చేయకుండా కూడ తమాషా చూస్తున్నాడు.'

కమల ముఖం పైకెత్తింది. నేను వంగిన సిగ్గులువంక చూచాను బండి వచ్చేవేళయింది. 'అందుచేతనే టిక్కెట్టుకు, కూడా డబ్బులు అడుగలేను. నేనీమధ్య అసలు ఎవడినీ డబ్బు అడగటమే లేదు. నాదగ్గరున్న డబ్బు ఈరెండు ప్లాటుఫారం టిక్కెట్టులకు సరిపోయింది. కనీసం నీకు టిక్కెట్ కొనిపెట్టలేని స్థితిలోకివచ్చా.'

కమల కాలితో నేలను గీరుతోంది. తల వంగిపోతోంది.'

'నాతో పాటు ఇకమీదట అనవసరంగా ఎందుకు కష్టాలు పడటం? నా చేతగానితనాన్ని ధృవపరుచుకోవట మౌతుంది నిన్నింకా బాధిస్తే' అంటున్నాడు.

కూసుకుంటూ బండి వచ్చేసింది. నా హృదయం కూస్తోంది. నీవొక అసమర్థుడివయిపోయావని ఏడుస్తోంది కమల.

బండిలో ఎక్కింది టిక్కెట్టు లేకుండా.

'నీకు ఏది సుఖమైతే ఆవిధంగా జీవించు. నన్ను తలచుకోకు. వెళ్లి వస్తాను. శలవు. కమలా' నా ఆఖరి వాక్యాలు నన్ను అక్కడ నిలుచోకుండా చేశాయి.

భార్యను ప్లాటుఫారం టికెట్‌తో పంపిన నేను ఈ ప్రపంచంలో ఎందుకు పనికివస్తానో ఎవడికీ బహుశా తెలియదేమో. కాని, ఆరాత్రి మా అన్న నాకు టికెట్ కొని, రైలెక్కించి పంపాడు రైలుక్రిందబడి చనిపోయిన కమలకు దహన సంస్కారాలు చేయాలని, అంతటితో మా అన్న నెరవేర్చవలసిన 'విధుల'న్నీ ముగిశాయి.